నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 1 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 1, 2023

RAJANNA SIRCILLA

పేజీలు : 8
PAGES




ఓటు వేసిన అనంతరం సిరా గుర్తును చూపుతున్న మంత్రి కేటీఆర్ దంపతులు, వేములవాడ, మానకొండూర్, చొప్పదండి, బీఆర్ఎస్ అభ్యర్థులు చల్మెడ లక్ష్మీనరసింహారావు, రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్

గురువారం సాయంత్రం 5గంటల వరకు నియోజకవర్గాల వారీగా నమోదైన పోలింగ్ శాతం వివరాలు

| నియోజకవర్గం | పోలింగ్ శాతం |
|---|---|
| కరీంనగర్ | 64.17 |
| మానకొండూర్ | 75.12 |
| హుజూరాబాద్ | 70.23 |
| చొప్పదండి | 70.25 |
| జగిత్యాల | 73.54 |
| కోరుట్ల | 73.69 |
| ధర్మపురి | 77.5 |
| సిరిసిల్ల | 73.42 |
| వేములవాడ | 78.43 |
| పెద్దపల్లి | 67.01 |
| రామగుండం | 67.21 |
| మంథని | 74.12 |

జిల్లాలో పోలింగ్ శాతం
**75.92**



సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఓటు వేసిన అనంతరం సిరా గుర్తును చూపుతున్న యువతి



జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు





బద్దెనపల్లి స్ట్రాంగ్ రూమ్‌కు ఈవీఎంలను తరలిస్తున్న సిబ్బంది

# ముగిసిన సమరం

- ఉమ్మడి జిల్లాలో సజావుగా ఓటింగ్
- ఉదయం 7 గంటల నుంచే కదిలిన ఓటర్లు
- సమయం ముగిసినా 172 కేంద్రాల్లో బారులు
- పలుచోట్ల కొద్దిసేపు ఈవీఎంల మొరాయింపు
- చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతం
- ఊపిరిపీల్చుకున్న యంత్రాంగం
- స్ట్రాంగ్ రూముల్లో అభ్యర్థుల భవితవ్యం
- ఈ నెల 3న ఓట్ల లెక్కింపు
- గెలుపోటముల అంచనాల్లో నేతలు తలమునకలు
- ఎల్లుండి దాకా ఎదురుచూపులే

..2లో

## అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

అసెంబ్లీ ఎన్నికల సమరం ముగిసింది. ఇక కౌంటింగ్ మాత్రమే మిగిలి ఉన్నది. గురువారం పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగింది. చెదురుమదురు ఘటనలు మినహా అంతటా ప్రశాంతంగా పూర్తయింది. 12 నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 దాకా.. కొన్ని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా మంథని నియోజకవర్గంలో నాలుగు గంటల దాకా ఓటింగ్ సాగింది. సమయం దాటినా దాదాపు 172 పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు బారులు తీరడంతో అదనంగా ఒకటీ రెండు గంటల పాటు కొనసాగించాల్సి వచ్చింది. గతంతో పోలిస్తే ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలోనూ పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా.. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో నాలుగు జిల్లాల యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నది. ఓటింగ్ తర్వాత ఈవీఎంలను స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచగా, ఆయా పార్టీల అభ్యర్థులు గెలుపోటముల అంచనాల్లో మునిగి తేలుతున్నారు. ఆదివారం ఓట్ల లెక్కింపు ఉండనుండగా, ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

**- కరీంనగర్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**



.. 8లో

జిల్లాకేంద్రంలోని కుసుమ రామయ్య పాఠశాలలో ఓటర్లకు కరచాలనం చేస్తున్న మంత్రి కేటీఆర్

## ప్రజలతో రామన్న

### పోలింగ్ సరళిని పరిశీలించిన మంత్రి కేటీఆర్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్ గురువారం పర్యవేక్షించారు. తంగళ్లపల్లి, జిల్లెల్ల, సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్ బాలిక ఉన్నత పాఠశాల, కుసుమ రామయ్య ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయాచోట్ల కేంద్రాలకు వెళ్తూ ప్రజలను పలుకరించారు.

**- సిరిసిల్ల/ సిరిసిల్ల రూరల్, నవంబర్30**



ఓటు వేసిన అనంతరం సిరా గుర్తును చూపుతున్న యువతి

## ఓటోత్సాహం

- ఊరూరా పోటెత్తిన ఓటర్లు

..మధ్యపేజీలో